# దశ
నిజం.. నిర్భయంగా..

02
శనివారం
7-6-2025
WWW.DASHANEWS.COM




## అక్కినేని వారి ఇంట పెళ్లి సందడి

**దశ, హైదరాబాద్:** శుక్రవారం తెల్లారిజామున 3 గంటలకు నటుడు అఖిల్ అక్కినేని, జైనాబ్ ల వివాహం జరిగింది. జూబ్లీ హిల్స్ లోని నాగార్జున అక్కినేని హౌస్ లో పెళ్లి వేడుక జరిగింది. మెగాస్టార్ చిరంజీవి సురేఖ దంపతులు, రామ్ చరణ్ ఉపాసన దంపతులు, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తదితరులు హజరయ్యారు. జూన్ 8 ఆదివారం అన్నపూర్ణ స్టూడియో లో రిసెప్షన్ జరగనుంది. రిసెప్షన్ కు టాలీవుడ్ టాప్ స్టార్స్, బడా రాజకీయ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హజరు కానున్నారు. ఆదివారం జరిగే రిసెప్షన్ ను అక్కినేని ఫ్యామిలీ భారీ లెవల్ లో నిర్వహిస్తోంది.

# ‘టాస్క్’ ద్వారా 4,100 మందికి ఉద్యోగాలు



## అధికారులను ఆదేశించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్

**దశ ,హైదరాబాద్:** ఈ విద్యా సంవత్సరంలో కనీసం 6 వేల మంది నిరుద్యోగులకు ఆధునాతన సాంకేతిక శిక్షణ అందించి ప్లేస్ మెంట్స్ కల్పించేలా భారీ లక్ష్యం నిర్దేశించుకోవాలని తెలంగాణా అకాడెమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) అధికారులను ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం నాడు ఆయన ‘టాస్క్’ చేపడుతున్న కార్యక్రమాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో 4100 మంది ఉద్యోగాలు పొందడంలో టాస్క్ క్రియాశీలకంగా వ్యవహరించడం పట్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు నైపుణ్యాలను అందించడంలో టాస్క్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన తెలిపారు ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా ఆయా స్కిల్స్ లో శిక్షణ అందించి ఉద్యోగాలు పొందడంలో సాయం చేస్తోందని చెప్పారు. గడచిన ఏడాది కాలంలో టాస్క్ సంస్థ రికార్డు స్థాయిలో 1,37,677 మంది విద్యార్థులు, 2791 మంది ఫ్యాకల్టీ సభ్యులకు వివిధ సాంకేతిక, నైపుణ్య అంశాల్లో శిక్షణ అందించిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. “21 జిల్లాల్లోని 148 కళాశాలు, పలు కంపెనీల ప్రాంగాణాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో 4100 మంది ప్రతిభావంతులు ఉద్యోగాలు పొందడంలో టాస్క్ కీలక పాత్ర పోషించింది. వెరిస్క్ ఎనలైటిక్స్ అనే అమెరికన్ కంపెనీ హైదరాబాద్ క్యాంపస్ కోసం ఏడాదికి రూ.11 లక్షల ప్యాకేజితో సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకుంది. ఉద్యోగాలు సాధించిన మొత్తం 4100 మందిలో, కనీస వార్షిక ప్యాకేజి రూ.2.4 లక్షలు. హ్యుండాయ్ మోబిస్ సంస్థ టాస్క్ ద్వారా 42 మందికి శిక్షణ అందించి ఉద్యోగాల్లో నియమించుకుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్ (యుబిఎస్) రూ.6 లక్షల వార్షిక ప్యాకేజితో 63 మందిని రిక్రూట్ చేసుకుంది. 1M1B (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) ఫౌండేషన్ తెలంగాణాలో ఏర్పాటు చేసిన గ్రీన్ స్కిల్స్ అకాడెమీ ద్వారా మేడ్చెల్, సంగారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల నుంచి 7,000 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు ఐక్యరాజ్య సమితి 2024 డిసెంబర్ లో న్యూయార్క్ లో నిర్వహించిన గ్లోబల్ సదస్సుకు హాజరయ్యారు. అంగ వైకల్యం ఉన్న యువతకు వివిధ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చి ఉద్యోగాలు పొందేలా సాయపడేందుకు, ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు టాటా ట్రస్ట్ తో టాస్క్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద మూడేళ్ల పాటు టాటా సంస్థ శిక్షణ కార్యక్రమాలు చేపడుతుంది.



## బక్రీద్ వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలి


### సీఐ నాగరాజ్ గౌడ్

**దశ, హయత్ నగర్:** బక్రీద్ వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలని సీఐ నాగరాజ్ గౌడ్ కోరారు . శుక్రవారం ముస్లిం పెద్దలతో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు . పండుగ అంతటా భద్రతా నియమాలను పాటించడం, శాంతిని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు . ఈ సందర్భంగా అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు .

## 8 ,9 వ తేదీలలో చేప మందు పంపిణీ

### ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**దశ , రంగారెడ్డి :** ఈ నెల 8 ,9 వ తేదీలలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చేప మందు ప్రసాదం పంపిణీ చేయబోతున్నట్లు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. శుక్రవారం హ్గాంది భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత 175 సంవత్సరాల నుంచి ఉబ్బసంతో బాధపడుతున్న వారికి చేప మందు ప్రసాదం బత్తిని కుటుంబ సభ్యుల ద్వారా ఇవ్వడం జరుగుతుంది . చేప మందు ప్రసాదాన్ని ప్రత్యేక ప్రణాళిక తో గతంలో కంటే ఎక్కువ క్యూ లైన్లు ఏర్పాటు చేసిన వివిధ సంస్థల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తిలిపారు. గతంలో 32 క్యూ లైన్లు ఉంటే ..ప్రస్తుతం 42 క్యూ లైన్లు ఏర్పాటు చేశామని,అధికారులను సమన్వయం చేసి ఫిషరీస్ డిపార్ట్ మెంట్ ద్వారా లక్షకు పైగా చేప పిల్లల ప్రసాదం పంపిణీ చేయబోతున్నామన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా చేప ప్రసాదం మందు పంపిణీచేస్తున్నామని, టీ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ హాజరు కానున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు చేప మందు ప్రసాదం వినియోగించుకోవాలని ,చేప మందు ప్రసాదం కోసం సమయనుసారం ప్రత్యేక టోకెన్లు ఇస్తున్నామన్నారు.



తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం లోని సీఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తోట నవ్య శ్రీ - సతీష్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను బీజేపీ నాయకులూ ఆశీర్వదించారు .
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, మండల అధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా మైనారిటీ నాయకులు సయ్యద్, వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

(దశ , తుంగతుర్తి )

## వనస్థలిపురంలో మహిళ ఆత్మహత్య

దశ, ఎల్బీ నగర్ : వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. దంపతులమధ్య చోటుచేసుకున్న విన్న వివాదంలో భార్య ఇంట్లో ఉరి వేసుకున్న ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనలో ముగ్గురు చిన్నారులు తల్లి ప్రేమకు దూరమైన విషాద సంఘటన గురువారం రాత్రి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం. వనస్థలిపురం కాంప్లెక్స్ సమీపంలో నివాసం ఉండే నవ్య (26) సురేష్ (28) భార్య భర్తలు, వీరికి ముగ్గురు పిల్లలు సంతానం, శివకుమార్ (4), సాయి శంకర్(2) వెర్రీ(4 నెలలు) వృత్తిరీత్యా సురేష్ ఎలక్ట్రిషియన్. దాదాపు ఆరు సంవత్సరాల క్రితం నవ్య సురేష్ లు ఇద్దరు ప్రేమ వివాహం చేసుకొని వనస్థలిపురం ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా ఇరువురి మధ్య మనస్పర్థలు ఏర్పడి తరచూ గొడవలు జరుగుతున్న క్రమంలో నవ్య ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో పిల్లలు ఏడుపు విన్న స్థానికులు తలుపు తట్టినప్పటికీ నవ్య నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.. సంఘటన స్థలానికి చేరుకున్న వనస్థలిపురం సీఐ తోట మహేష్ గౌడ్, ఎస్సై ఏడుకొండలు, మహిళా కానిస్టేబుల్ దీప, పోలీస్ సిబ్బంది తలుపులను తొలగించి చూడగా అప్పటికే నవ్య మృతి చెందిందని పోలీసులు తెలిపారు. ముగ్గురు చిన్నారులను పోలీసులు సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. తల్లి ఉరివేసుకొని చనిపోవడంతో ముగ్గురు చిన్నారులు తల్లి ప్రేమకు దూరం కావడం స్థానికులు కంటతడి పెట్టించింది.

## దంపతుల హత్య

**దశ ,రంగారెడ్డి:** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి బుద్వేలు జనచైతన్య వెంచర్ లో డబుల్ మర్డర్ జరిగింది. అబ్రిజ్ రెసిడెన్సీ అపార్ట్ మెంట్ 5వ అంతస్తులో ఉన్న షేక్ అబ్దుల్లా(70) , రిజ్వానా (65) దంపతులను దుండగులు హత్యచేసారు. కత్తులతో దాడి చేసి హతమార్చారు. దంపతులు రక్తం మడుగులో పడివున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తున్నారు. దొంగతనానికి వచ్చి డబ్బుల కోసం హత్య చేశారా , లేక మరేదైనా కారణమా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## వారి అభ్యంతరాల వల్లే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు..


**మొదటి పేజీ తరువాయి**

వినియోగంపై డబ్బు వసూలు చేయాలని డిపిఆర్‌లో ఉందని స్పష్టం చేశారు. బ్యారేజీల నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా? అని ఈటెలను కమిషన్ ప్రశ్నించింది. బ్యారేజీల నిర్మాణ అంశాలన్నీ నీటిపారుదల శాఖ కిందకే వస్తాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను ఇవాళ కమిషన్ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది.

# మరో తిరుమలలా యాదగిరి గుట్ట

**మొదటి పేజీ తరువాయి**

గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేశారు. దాంతోపాటు జిల్లాలో రూ.15 వందల కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభించారు. అనంతరం తిర్మలాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. గంధమల్లను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని సిఎం అన్నారు. సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ప్రశ్నించారు. “ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదు.. గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నాం” అని సిఎం రేవంత్ అన్నారు. తన పర్యటనలో భాగంగా సీఎం రూ. 1051.45 కోట్లతో పలు పనులకు శంకుస్థాపనలు చేసారు. రూ. 574.56



కోట్లతో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన రూ.183 కోట్లతో మెడికల్ కాలేజీ భవన నిర్మాణానినికి శంకుస్థాపన, రూ.25.50 కోట్లతో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని వార్డులో వాటర్, డ్రైనేజీ, సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, రూ.7.50 కోట్లతో కొలనుపాక గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం రూ.6 కోట్లతో కాల్వపల్లి గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం రూ.8.25 కోట్లతో మోటకొండూరు మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ నిర్మాణం, రూ. 22.75 కోట్లతో దాతర్పల్లి గ్రామంలో 20 వేల మెట్రిక్ సామర్థ్యం గల గోడౌన్ల నిర్మాణం, రూ. 21.14 కోట్లతో ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్లో బీటీ రోడ్ల నిర్మాణం రూ.2.75 కోట్లతో ఆలేరు మార్కెట్ కమిటీలో 2500 మెట్రిక్ సామర్థ్యం గల గోడౌన్ల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేసారు.
ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ లు, ముఖ్య నాయకులు, ఉన్నతాధికారులు. హజరయ్యారు.

## బీజేపీ మండల కమిటీ ఎన్నిక

**దశ ,మోత్కూరు:** భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండల కమిటీని జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామ చంద్రయ్య ల ఆదేశానుసరం శుక్రవారం మండల అధ్యక్షులు గుదే



మధుసూదన్ యాదవ్ బిజెపి మండల కమిటీని ప్రకటించారు . మండల ఉపాధ్యక్షులుగా, రాదారపు మల్లేశం, లెల్లెల బాలనర్సయ్య, నార్సింగ్ మహేష్, గుంటి సతీష్,, మండల ప్రధాన కార్యదర్శులుగా పైల్ల సతీష్, వేముల దశరథ, మండల కార్యదర్శులుగా బండ నరసింహ, బత్తిని సతీష్, బండారి నరేష్, సుతారపు వెంకన్న, కోశాధికారిగా కడమంచి యాదమ్మ సైదులు నియామకం నిర్వహించారు . మండలంలోని 10 గ్రామాలు 14 బూత్ ల నుండి 35 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా నియమించారు . నూతనంగా మండల కమిటీలో నియమితులైన వారందరికీ మండల అధ్యక్షులుమధుసూదన్ యాదవ్ , జిల్లా కోశాధికారి గుజ్జ సోమనసయ్య , జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, భీముడి తిరుమలరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితులైన వారందరు మోత్కూరు మండలంలో పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్టం చేస్తూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నానమనీ వారు ఆశాభావం వ్యక్తం చేశారు .

## క్రీడాకారులకు అదనపు సౌకర్యాల కల్పనకుకృషి : మధుయాష్కీ

**దశ , ఎల్బీ నగర్ :** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రత్యేక బడ్జెట్ను కేటాయించడం జరిగిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ అన్నారు . స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో అయన మాట్లాడారు . స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు . అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్ ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్,




బాడ్మింటన్, బాక్సింగ్, స్కేటింగ్ తదితర క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తో కలిసి మెడల్స్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి , కోచ్ అసోసియేషన్ అధ్యక్షులు దంతి వినోద్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ జె.రాజశేఖర్ రెడ్డి గారు, కోచ్ లు ఎం.వి ఫణి కిషోర్, స్వర్ణలత, రవీందర్, సైదులు, సాయి రెడ్డి, సమీరా బేగం, రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ గారు పాన్యానా జైపాల్ రెడ్డి , నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్ , దాము మహేందర్ యాదవ్, శ్రావణ్ గుప్తా, చెరుకు భవాని, కొండోజు శ్రీనివాస్ , రమాకాంత్, బత్తుల మల్లేష్ గౌడ్ , నాగార్జున రెడ్డి, మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు కేంద్ర పథకాలు చేరాలి

### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి

**దశ , ఎల్బీనగర్ :** గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని, గ్రామీణులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించాలని కార్యకర్తలు, నాయకులకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. నాగోల్ డివిజన్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా స్థాయి కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 11 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. వర్క్ షాప్ ప్రధాన అంశాలుగా 11 సంవత్సరాల మోదీ పాలన, పర్యావరణ పరిరక్షణ, అంతర్జాతీయ యోగా దినోత్సవం, 50 ఏళ్ల క్రితం ఎమర్జెన్సీ విధింపుపై, డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సహ వివిధ పార్టీ కార్యక్రమాలతో పాటు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.సమావేశంలోరాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బీజేపీ కార్యకర్త గ్రామ స్థాయిలోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, యోగా దినోత్సవాన్ని ప్రజల మధ్యలో నిర్వహించి, ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావాలి అన్నారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ 11 ఏళ్ల పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రభారి సుభాష్ చందర్ జీ, అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా కమిటీల కన్వీనర్లు ,కో కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

